వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాము లు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పా రు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉన్నాయన్నారు.

చెత్త తొలగింపులో జాప్యం లేదు

ముషీరాబాద్, జూలై 15: ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రతి ఉదయం చెత్త తొలగింపు పనులు చేపడుతున్నట్లు జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముషీరాబాద్ ప్రధాన మార్గంలో చెత్త పేరుకుపోయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, రోజు ఉదయం చెత్త తొలగించిన తరువాత సున్నం చల్లడం జరుగుతుందన్నారు. ఎక్కడా పారిశుధ్య పనులు నిర్లక్ష్యం చేయడం లేదన్నారు.

రైలు కిందపడి కూలీ ఆత్మహత్య

కాచిగూడ,జూలై 15: మనస్తాపంతో రైలు కిందపడి కూలీ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌లోని వీధిబావి ప్రాంతానికి చెందిన వెంకటస్వామి కుమారుడు గణేశ్(31) కూలీ. కొన్నేండ్లుగా తాగుడుకు బానిస కాగా భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపంతో ఆదివారం రాత్రి సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గణేశ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ,జూలై 15: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో బీహార్‌కు చెందిన వ్యక్తి గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన ప్రకారం.. బీహార్‌కు చెందిన భగత్ కుమారుడు శంభోకుమార్ కుశ్యా శివరాంపల్లిలోని జ్యోతి టాయిస్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆదివారం శివరాంపల్లి-బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వంశీధర్‌కు తైక్వాండో చాంపియన్ షిప్

రవీంద్రభారతి,జూలై15 : డాక్టర్ వంశీధర్ నాలి 1వ ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్ 2024 సిల్వర్ మెడల్‌ను సాధించారు. క్యోరుగు సీనియర్‌మేలో 68 కేజీ వెయిట్ లిఫ్ట్ కేటగిరిలో పోటీపడి ప్రతిభ కనబరిచారు. వంశీధర్ నాలికి సిల్వర్ మెడల్‌ను వెటరన్స్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.కె. మిశ్రా అందజేశారు. మేజర్ జనరల్ గగన్‌దీప్‌బక్షి, వెటరన్ బ్రిగ్ జీజే సింగ్, వెటరన్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అశోక్‌కుమార్‌లెంకా, మాస్టర్ దండు సురేశ్ ఉన్నారు.

ఆర్.కృష్ణయ్యకు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

రవీంద్రభారతి, జూలై15: నిరుద్యోగులు, విద్యార్థుల కోసం పోరాటాలు చేసి చరిత్ర సృష్టించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర బీసీ సంక్షేం సంఘం యువజన విభాగం కన్వీనర్ టి.రాజ్‌కుమార్ అన్నారు. లేఖ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కోరారు. ఈ సందర్భంగా ఆయన బషీర్‌బాగ్‌లో మాట్లాడుతూ ఆర్. కృష్ణయ్య ఉద్యమాలే జీవితంగా 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారని తెలిపారు.

యువకులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన యువకులకు సత్కారం

ముషీరాబాద్, జూలై 15: ముషీరాబాద్ డివిజన్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ సోమవారం పర్యటించి పరిస్థితిని వాకబు చేశారు. డివిజన్‌లోని బాప్టిస్టు చర్చి, జాంబవీనగర్, ఆదర్శ అపార్టుమెంటు ప్రాంతాల్లో పర్యటించి వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత పరిస్థితిని పరిశీలించారు. రోడ్లపై పెరుకుపోయిన మట్టి, బురదను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఆదివారం రాత్రి వరద ఉధృతికి కారులో కొట్టుకొనిపోతున్న నలుగురిని కాపాడిన యువకులను ఎమ్మెల్యే సత్కరించారు. ప్రాణాలకు తెగిలించి వరద ఉధృతిలో కారు అద్దాలు పగులకొట్టి నలుగురిని కాపాడిన బీఆర్ఎస్ నేత నాగులుయాదవ్ కుమారుడు మోహన్, ప్రణీత్ యాదవ్‌లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, నాగులు యాదవ్, ఎ.శ్రీనివాస్, భాస్కర్ నేత, రాజు తదితరులు పాల్గొన్నారు.

బోనాలు వైభవంగా నిర్వహించేదుకు కృషి..

చిక్కడపల్లి : కనకాల శ్రీ కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వాహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులకు సూచించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లో శ్రీ కట్టమైసమ్మ దేవాలంయలో ఈ నెల28, 29 న బోనాల ఉత్సవాల ఏర్పాట్లు కోసం అన్ని శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బోనాల ఉత్సవాలు నిర్వహించేందుకు ఇచ్చే నిధులు కొత్తగా దరఖాస్తు చేసుకున్న దేవాలయాల నిర్వాహకులుకు అందించాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను కార్యనిర్వాహణాధికారి సాంబశివ రావు, కవాడిగూడ కార్పొరేటర్ రచణ శ్రీ, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఆలయం ఫౌండర్ గోల్కొండ గౌతమ్ కుమార్ పటేల్‌తో కలిసి ఆవిష్కరించారు. అర్చకుడు సత్విక శర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీఎంసీ కాద మొహినుద్దీన్, సిమాయత్‌నగర్ తాసీల్దార్ సంధ్యరాణి పాల్గొన్నారు.

చలో సెక్రటేరియట్ నేపథ్యంలో భారీగా పోలీసులు

చిక్కడపల్లి, జూలై 15: నిరుద్యోగులు సోమవారం చేపట్టిన ఛలో సెక్రటేరియట్ కు పిలుపునిచ్చారు. దీంతో అశోక్ నగర్ చౌరస్తా, ఆర్టీసీ క్రాస రోడ్స్, ఇందిరాపార్క్ చౌరస్తా, సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద పోలీసులు ఉదయం నుంచే భారీగా మోహరించారు. అశోక్‌నగర్ చౌరస్తా వద్ద డివైడర్‌ను ఏర్పాటు చేశారు. హాస్టల్ వద్ద నిఘా పెట్టారు. అనుమానం వచ్చిన వారిని ప్రశ్నించి వారి వివరాలను తీసుకున్నారు. చిక్కడపల్లిలో ఉండే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు సురేశ్‌ను అరెస్టు చేసి చిక్కపపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

డాక్టర్ ఆలూరి విల్సన్‌కు బంగారు నంది అవార్డు

ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎలివేట్ కల్చరల్ ఎలైట్ స్టూడియోలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవతో పాటు ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిస్తున్న ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్ చేస్తున్న సేవలకుగాను బంగారు నంది అవార్డుతో నటులు డాక్టర్ సీహెచ్ మాణిక్‌రావు, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరిండెంట్ డాక్టర్ పి.వి.పి. అంజనీకుమారి, నటులు కె.అర్జునరాజు, శ్రీజ, ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.ఇందిర పాల్గొని ప్రదానం చేసి సత్కరించారు. **– తెలుగు యూనివర్సిటీ**

అంబర్‌పేటలో ఘటం ఊరేగింపు ప్రారంభం

ఘటం ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూలై 15 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో అమ్మవారి ఘటానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కమిటి ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘటాన్ని ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, బ్యాండు మేళాలతో అమ్మవారి టెంపుల్ నుంచి ప్రధాన రహదారిలో ఉన్న బొడ్రాయి వరకు చేరుకొని అక్కడ పూజలు చేసిన అనంతరం తిరిగి మహంకాళి దేవాలయం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, దేవస్థాన సేవా సమితి అడ్వయిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లిఖార్జున్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బి.వెంకట్‌రెడ్డి, ఫైనాన్స్ కమిటి చైర్మన్ పి.గిరిధర్‌గౌడ్, కమిటి ప్రతినిధులు సి.శ్రీనివాస్ ముదిరాజ్, మోర శ్రీరాములుముదిరాజ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ చంద్రమోహన్, గణేశ్, బీజేపీ నాయకులు అచ్చిని రమేశ్, డి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీర్లకు ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే

మొహర్రంను పురస్కరించుకొని నల్లకుంట

నల్లకుంటలో పీర్లకు ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్కన నెలకొల్పిన పీర్లకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వై.అమృత, బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమణానాయుడు, మేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైశ్యహాస్టల్ డే వేడుకలు

కాచిగూడ,జూలై 15 : విద్యార్థులు పుస్తకాలు చదివిన ప్పుడే కొత్త విషయాలను తెలుసుకోవచ్చునని జ్ఞాననిధి సేవా ట్రస్ట్ చైర్మన్ గీత ఆచార్యా ఎం.శ్రీనివాస్ అన్నారు. వైశ్య హాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్ అధ్యక్షతన సోమవారం రాత్రి కాచిగూడలో వైశ్యహాస్టల్ డే వేడుకలు హాస్టల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.శ్రీనివాస్ హాజరై ఇటీవల నిర్వహించిన పలు క్రీడా,సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. చైర్మన్ జి.ధనుంజయ, వి. నగేశ్, కూర రఘువీర్, వి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, పబ్బతి రవిప్రసన్న, పి.రాజేశ్వర్ రావు, వెంపటి మధు,కొట్రికే భాస్కర్‌గుప్త, వెంకటేశ్వర్ రావు, ఎన్.శ్రావణ్‌కుమార్, శీలేంద్రనాథ్‌గుప్త పాల్గొన్నారు.

సమస్యలు లేకుండా చూడండి

బస్తీలలో దోమల నివారణకు, చెత్త కుప్పలు ఉండకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్ - 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు కాంగ్రెస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ అల్ హజ్రి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గం పలు బస్తీలలో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దోమల బెడద నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. అంతే కాకుండా బస్తీలలో చెత్తకుప్పలు లేకుండా తొలగించాలని కోరారు. దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ చర్యలు చేపడతానని అన్నారు. నాయకులు వినోద్ చౌగ్లె, దర్శన్ కుమార్, మహేశ్‌బాబు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూలై 15

డెంగీ పై అవగాహన కార్యక్రమాలు

అంబర్‌పేట, జూలై 15 : అంబర్‌పేటలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ, పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో డెంగీ పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని 37 పాఠశాలలు, 11 కళాశాలల్లో డెంగీని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫ్రైడే-డ్రైడే పై అవగాహన కల్పించారు. జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్, డీసీ మారుతీ దివాకర్ ఆదేశాల మేరకు ఏఎంఓహెచ్ డా.హేమలత, సర్కిల్ ఎంటమాలజీ ఏఈ అంబిక, ఎస్ఎస్ తిరుపతి నాయక్, ఈఎఫ్ఏలు, 40 మంది ఎస్ఎఫ్ఏలు కలిసి విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కార్వాన్, జూలై 15 : కార్వాన్‌లోని ముస్తయిద్ పురా ప్రభుత్వ పాఠశాల 1995-96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలను వీడి 30 ఏండ్లు అవుతున్న క్రమంలో అందరూ కలిసి రీయూనియన్ పేరుతో కార్వాన్‌లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఒక్కచోటికి చేరారు. ఈ సందర్భంగా వారికి చదువులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం తమ స్నేహానికి గుర్తుగా ఒకరికొకరు జ్ఞాపికలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగేశ్, సుదర్శన్, శ్రీనివాస్, నరసింహ, వేణుగోపాల్, శ్రీధర్, కెమోజు శ్రీనివాస్, రవీందర్, దత్తరాజు, గోపాల క్రిష్ణ మూర్తి, శేఖర్, వెంకటేశ్, మైకం శ్రీనివాస్, కరణ్, చంద్రశేఖర్, రామక్రిష్ణ, విద్యావతి, ఉమా, నిర్మల, శ్రీవాణి, ఉమాబాయి, నివేది, సుచిత్ర, భాగ్యలక్ష్మి, సావిత్రి, పద్మావతి తదితరులు తమతమ కుటుంబ సభ్యులతో కలిసి చిన్నప్పటి స్నేహితులను కలుసుకొని సంతోషంలో మునిగితేలారు.

నూతన విద్యార్థులకు స్వాగతం

భాష్యం ఉన్నత పాఠశాల సంతోష్‌నగర్ శాఖలో చేరిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భాష్యం ఉన్నత పాఠశాల జెడ్ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలు, విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఆట పాటలు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా భాగస్వామ్యం చేస్తుందన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– అబిడ్స్, జూలై 15

దుర్గాబాయి దేశ్‌ముఖ్‌కు నివాళి

అంబర్‌పేట, జూలై 15: దుర్గాబాయి దేశ్‌ముఖ్ 115వ జయంతిని సోమవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కొండ లక్ష్మికాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డా.ఎన్. గౌతంరావు, పి.గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ స్టేట్ సెక్రటరీ ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, జాయింట్ సెక్రటరీలు డా.పుట్ట పాండురంగయ్య, డా.జి.హరిచరణ్, సభ్యు లు కరణ్ రెడ్డి, సుబ్బారెడ్డి, రఘువీర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, దుర్గాబాయి లా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గోల్కొండలో కొనసాగుతున్న ఆషాఢ బోనాలు

మెహిదీపట్నం, జూలై 15 : గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో తెలంగాణ ఆషాఢ మాసం బోనాలు భక్తి, శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి అమ్మవారికి అర్చనలు నిర్వహించిన అనంతరం బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి, సభ్యులు జి.నరేశ్, కామళ్ల రాధిక, అనిల్ యాదవ్, జి.రాకేశ్ తదితరులు

పూజలు చేశారు. బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్ ఉన్నారు.

బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్

ఎల్బీనగర్/ మెహిదీపట్నం, జూలై 15 : బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. బోనాల పండుగ నిర్వహణకుగాను ప్రభుత్వం నుంచి పలు దేవాలయాలకు చెక్కుల మంజూరయ్యాయి. సోమవారం నాంపల్లి నియోజకవర్గంలోని విజయనగర్‌కాలనీ హనుమాన్ దేవాలయంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి ఎమ్మెల్సీ పాల్గొన్నారు. 70 దేవాలయాలకు మంజూరైన రూ. 40 లక్షల చెక్కులను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మాట్లాడుతూ జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ప్రతి ఆలయానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయం నుంచి జ్యోతి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, దేవాలయ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మెట్టు సాయికుమార్

తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మెట్టు సాయికుమార్ సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి ఆయన కుటుంబ సమేతంగా వెళ్లి జ్ఞాపికను అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర స్థాయి చైర్మన్‌గా నియమించడం సంతోషకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడ్తానని తెలిపారు. **– అబిడ్స్, జూలై 15**

మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి

మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో పాటు పడుతున్నారని మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ అన్నారు. మెట్టు సాయికుమార్‌ను ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ఆయన శాంతినగర్‌లోని మత్స్య భవన్‌లో సాయికుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు రాకేశ్‌సింగ్, శశిరాజ్‌సింగ్, శ్రీను, జైరాం, గోపీసింగ్, రాబర్ట్, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు. **– అబిడ్స్, జూలై 15**

టోలిచౌకిలో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

మెహిదీపట్నం, జూలై 15 : వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి టోలిచౌకిలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

బాక్స్ డ్రైన్‌లకు మరమ్మతులు

నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ ప్రాంతంలో సోమవారం నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, జలమండలి డీజీఎం జవహర్ అలీతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బాక్స్ డ్రైన్‌ల పైకప్పులను తొలగించి వర్షం నీరు పోయేలా చర్యలు చేపట్టారు.

గోల్కొండలో పీర్ల పండుగ

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ రిసాల బజార్‌లో మొహర్రం పురస్కరించుకుని సోమవారం రాత్రి గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి పీర్లకు ప్రార్థనలను చేశారు. శ్రీకాంత్‌చారి, సురేశ్‌చారి పాల్గొన్నారు. **– మెహిదీపట్నం, జూలై 15**

పౌష్టికాహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి

కాచిగూడ, జూలై 15: అంగన్‌వాడి కేంద్రంలో చదువుతున్న పిల్లల పౌష్టికాహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని మోతిలాల్ నెహ్రూనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ హాజరై మాట్లాడుతూ.. అంగన్‌వాడిలోని 3-5 ఏండ్ల పిల్లలకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఐసీడీఎస్ కె. బాల, ప్రథం, మహేశ్వరి, షర్మిల, శోభ, యశోద పాల్గొన్నారు.

అంబర్‌పేటలో జోనల్ కమిషనర్ పర్యటన

అంబర్‌పేట, జూలై 15 : అంబర్‌పేట నియోజకవర్గంలో సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్ పర్యటించారు. సర్కిల్ డీసీ మారుతీదివాకర్‌తో కలిసి ఆయన మొదట గోల్నాక డివిజన్ కమలానగర్‌లో వరదనీటి కాలువను పరిశీలించారు. అందులో పేరుకుపోయిన వ్యర్థాలు, పూడికతీతను గమనించారు. వెంటనే దాన్ని తొలగించాలని ఈఈ పేర్రాజును ఆదేశించారు. అక్కడ నుంచి అంబర్‌పేట స్మిమ్మింగ్‌పూల్‌ను పరిశీలించారు. అందులో టాయిలెట్స్ ఎలా ఉన్నాయని, ఎప్పటికప్పుడు స్విమ్మింగ్‌పూల్‌లో రీట్రీట్ చేస్తున్నారా అని అడిగారు. వాటిని కూడా వెనువెంటనే చేపట్టాలని ఈఈకి చెప్పారు. అనంతనం నల్లకుంట డివిజన్ నర్సింహబస్తీకి వెళ్లి అక్కడ తొలగించిన జీవీపీ పాయింట్‌ను పరిశీలించారు.

దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

గోల్నాక, జూలై 15 : దోమ కాటుతో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, వీటి నుంచి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌వో హేమలత అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ బాపునగర్ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్లో ట్రస్మా నియోజకవర్గం ఆధ్వర్యంలో దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్, నియోజకవర్గం ట్రస్మా అధ్యక్షుడు రాజశేఖర్, మలేరియా విభాగం సిబ్బంది రాఘవేందర్, పాషా తదితరులు పాల్గొన్నారు.